



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 07-12-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 68 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి

### వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై సీఎం సమీక్ష



అమరావతి: ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుఅయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు.

"ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీని కోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగు చేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతో పాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సీఎం వైఎస్ జగన్ అన్నారు. సేంద్రీయ, ప్రకృతిసేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి.

రసాయన ఎరువులు, పురుగుమందులు స్థానే ప్రత్యామ్నాయంగా సేంద్రీ పద్ధతులద్వారా పంట సాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్బీకే పరిధిలో ఏర్పాటుచేస్తున్న సీహెచ్‌సీలో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రీయ వ్యవసాయినికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రీయ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి.

**ఖరీఫ్‌లో 1.12 కోట్ల ఎకరాల ఇ-క్రాప్**

45,35,102 మంది రైతులు ఇ- క్రాప్ చేయించుకున్నారు. రబీలో ఇ-క్రాప్ ప్రారంభించామని తెలిపిన అధికారులు ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్‌సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సీఎం. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు, రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశం.. క్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి వీటిని నీరేగార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి. ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే.. వారిని తొలగించడమే కాదు.. చట్టంముందు నిలబెడతాం అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైనా కఠిన చర్యలు ఉంటాయి. రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు. డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగు చేస్తున్న భూమి , వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సీఎం ఆదేశం పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి, ఆర్గానిక్ మిల్క్‌పైన మార్కెటింగ్‌పైన దృషిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి. అలాగే ఆర్గానిక్‌ఉత్పత్తుల ప్రాసెసింగ్‌పైన కూడా దృష్టిపెట్టండి. జిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్‌కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలి

జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపైనా సీఎం సమీక్ష డిసెంబరులో కృష్ణా, అనంతపురం జిల్లాల్లో పాలవెల్లువ కార్యక్రమం ప్రారంభం పాలవెల్లువ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకూ 1,77,364 మహిళలకు లబ్ధి

సగటున రోజువారీ పాలసేకరణ నవంబర్, 2020లో 2,812 లీటర్లు, నవంబర్ , 2021లో 71,911 లీటర్లు ఇప్పటివరకూ 1కోటి 32లక్షల లీటర్ల పాలు కొనుగోలు

## భారత్- రష్యా బంధం సుస్థిరం



దిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇక్కడకు రావడం భారత్‌తో ఆయనకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్-రష్యాల మధ్య సంబంధాల్లో ఎటువంటి మార్పూ రాలేదని ఉద్ఘాటించారు. సంక్షోభ సమయంలో వ్యాక్సిన్‌తో పాటు మానవతా సహాయంలో ఇరు దేశాలు పూర్తి సహకారం అందించుకున్నాయని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ సందర్భంగా భారత ప్రధాని ఈ విధంగా మాట్లాడారు.

గడిచిన మూడు దశాబ్దాలుగా ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని, ఆ ఘనత మీకే చెందుతుందని పుతిన్‌తో మోదీ పేర్కొన్నారు. ఆర్థికరంగంలో సుదీర్ఘకాలంగా ఉన్న ఇరుదేశాలు సహకారాన్ని గుర్తుచేసిన మోదీ.. ఈ భాగస్వామ్య లక్ష్యాలను సాధించడంలో భాగంగా వ్యాపారవేత్తలను కూడా ప్రోత్సహించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయాల్లో వేగంగా మార్పులు, మారుతున్న ప్రపంచ రాజకీయాలను ప్రస్తావించిన భారత ప్రధాని మోదీ.. ఇలాంటి ఎన్ని మార్పులు వస్తున్నప్పటికీ ఇరు దేశాల మధ్య సంబంధాలు సుస్థిరంగా ఉన్నాయని అన్నారు.

భారత్, రష్యాల మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వార్షిక సదస్సులో పాల్గొనడంలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సాయంత్రం దిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో దిగిన ఆయనకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాగతం పలికారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌కు చేరుకున్న ఇరువురు నేతలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులతో పాటు అఫ్ఘానిస్థాన్‌లో నెలకొన్న పరిస్థితులపై ఇద్దరు నేతలు చర్చించారు.

**భారత్ నమ్మకమైన మిత్రదేశం..**

'ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ తరువాయి 2లో..

## పోలవరం నీటి పారుదల పనులకే నిధులు

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ ( విజయభాను న్యూస్) : పోలవరం ప్రాజెక్ట్‌లో ఇరిగేషన్ విభాగానికి మాత్రమే నిధులు కేటాయించబోతున్నట్లు జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు సోమవారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు. 2017-18 ధరల ప్రాతిపదికపై పోలవరం ప్రాజెక్ట్ పనులకు సంబంధించి రెండవసారి సవరించిన అంచనా వ్యయం మొత్తం 55,548 కోట్లను 2019 ఫిబ్రవరిలో జరిగిన సలహా సంఘం సమావేశం ఆమోదించినట్లు తెలిపారు. తదుపరి దీనిని పరిశీలించిన రివైజ్డ్ కాస్ట్ కమిటీ సవరించిన అంచనా వ్యయంలో కేవలం తరువాయి 2లో..

## ఓటీఎస్ పేరుతో బలవంతపు వసూళ్లు

### తెదేపా అధినేత చంద్రబాబు




అమరావతి: జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం పేరుతో వైకాపా నేతలు ప్రజల్ని మోసం చేస్తున్నారని తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. ఇళ్లకు ఓటీఎస్ పేరుతో పేదల మెడకు ఉరితాళ్లు వేస్తారా? అని నిలదీశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఓటీఎస్ పేరుతో బలవంతంగా వసూలు చేస్తూ.. స్వచ్ఛందమంటారా? అని ప్రశ్నించారు. మాట తప్పడం, మడమ తరువాయి 2లో..

## డిప్యూటీ మేయర్-2 కార్యాలయం ప్రారంభం





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని సెల్లార్ ఫ్లోర్ నందు జివిఎంసి డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ కార్యాలయాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ చైర్మన్ కె. కె. రాజు, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు, విశాఖపట్నం కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటి చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు డిప్యూటీ మేయర్-1 జియ్యాని శ్రీధర్, వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, పలువురు కార్పొరేటర్లు, రెండవ డిప్యూటీ మేయర్ ను అభినందించారు.





# హెూమ్ గార్డుల సేవలు అభినందనీయం

- హెూంగార్డుల సంక్షేమానికి కృషి- హెూమ్ గార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.
- విధుల్లో అంకితభావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలి.
- హెూమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవంలో జిల్లా ఎస్పి బొడ్డేపల్లి కృష్ణారావు



విశాఖపట్నం రూరల్ (విజయభాను న్యూస్) :

పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హెూమ్ గార్డుల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్.పి బొడ్డేపల్లి కృష్ణారావు ఐ.పి.ఎస్. కొనియాడారు. డిసెంబర్ 6 న హెూమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం, పెరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా ఎస్.పి విచ్చేసారు. ఈ సందర్భంగా హెూమ్ గార్డుల పెరేడ్ ను పరిశీలించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1949 లో చైనా దేశంతో మన దేశం యుద్ధం చేసే సమయంలో మొట్టమొదటి సారిగా హెూమ్ గార్డు లను తెరపైకి తెచ్చారన్నారు. హెూమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం ద్వారా హెూమ్ గార్డుల ప్రాధాన్యతను, పోలీసు శాఖ కు వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ' హెూమ్ గార్డ్ రైజింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోందన్నారు.

విశాఖపట్నం జిల్లాలో 609 మంది హెూంగార్డులు ఉండగా వారిలో 84 మంది మహిళా హెూంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు, పోలీసులకు ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నారన్నారు. హెూమ్ గార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఏ.పి గవర్నమెంట్ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, సుకన్య సమృద్ధి పథకం, వై.ఎస్.ఆర్ బీమా పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తదితర పథకాలను హెూమ్ గార్డులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విధుల్లో అంకితభావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వీరి సేవలు ప్రశంసనీయమన్నారు. కరోనా సందర్భంగా మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి అండగా ఉండి, వారి కుమారునికి హెూమ్ గార్డ్ గా ఉద్యోగం కల్పించి, వారికి రావలసిన అన్ని బెనిఫిట్స్ అందేలా తగు చర్య తీసుకోవడం జరిగిందన్నారు

ఈ కార్యక్రమంలో దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ బి.లక్ష్మీనారాయణ, ఏ.ఆర్. డి.ఎస్.పి ఆర్.పి.ఎల్. శాంతికుమార్, డీఎస్పీ అనకాపల్లి బి.సునీల్, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ ఎల్. భాస్కరరావు, ఆర్.ఐ లు బి.రామకృష్ణారావు, కె.వెంకట్రావు, సతీష్, ఎస్సై / ఆర్.ఎస్.ఐ. నాయుడు, హెూమ్ గార్డులు పాల్గొన్నారు.



## బలమైన రాజ్యాంగాన్ని భారతీయ పౌరులకు అందించిన గొప్ప మేధావి అంబేద్కర్



గాజువాక (విజయభాను న్యూస్) : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సోమవారం బి సి రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత బలమైన రాజ్యాంగాన్ని భారతీయ పౌరులకు అందించిన గొప్ప మేధావి, న్యాయ వాదిగా, ఆర్థిక శాస్త్రవేత్త గా, రాజకీయ శాస్త్రవేత్త గా, సంఘ సంస్కర్తగా ఇలా దేశానికి సేవలను అందించిన త్యాగ శీలీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని దేవన్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీమతి పల్లా చిన్నతల్లి, 74వ వార్డ్ కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, వార్డ్ ఇన్చార్జి దొడ్డి రమణ, ధర్మల శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పరదేశి, గొందేసి వెంకటరమణారెడ్డి, పల్లా పెంటారావు, మద్దాల అప్పారావు,

గంట్యాడ గురుమూర్తి, గొందేసి మహేష్ రెడ్డి, గొందేసి నాగు, వెంకట అప్పారావు, మంజుల, కల్పనా, ఉమా, జుట్టు లక్ష్మి, ఇంకా ముఖ్య, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



గాజువాక (విజయభాను న్యూస్) : రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా సోమవారం బీజేపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో గాజువాక తహసీల్దారు కార్యాలయం ఎదుట గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పార్టీ పెద్దల సూచనల మేరకు భారతరత్న మన రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 65వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించామని

చెప్పారు. డా.బిఆర్ అంబేద్కర్ గారు తన జీవితకాలంలో అణగారిన వర్గాల గొంతుకను వినిపించి వారి సాదికారతకు పాటుపడ్డారని ప్రపంచంలో ఆయనకు ఉన్నన్ని డిగ్రీలు మరెవరికీ లేవని అపరమేదావని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రదాని నరేంద్ర మోదీ నిరంతరం పనిచేస్తున్నారని గుర్తుచేసారు. కార్యక్రమంలో నాయకులు టేకేటి.పెంటయ్య ,కట్టా.పద్మ,బాటా.శ్రీను,సిరసపల్లి నూకరాజు ,బొండా.యల్లాజీరావు,శ్రీదేవి,గూటూరు.శంకరరావు ,శ్రీరామమూర్తి,ప్రసాదశర్మ,రామస్వామి,రాజశేఖర్ దేముడు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్పురంలో అంబేద్కర్కు నివాళ్లు

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం ఏఎల్పురం గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ లోచల సుజాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బివి.రమణ, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రినాయుడు సంస్మరణ సభకు హాజరైన జనసేన రాష్ట్ర నాయకులు



గొలుగొండ : ఇటీవలే మృతి చెందిన జనసేన నాయకులు గేదె ఎర్రినాయుడు సంస్మరణ సభ సోమవారం గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర నాయకులు తమ్మిరెడ్డి శివశంకర్ విచ్చేసి ఎర్రినాయుడు చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఎర్రి నాయుడు కుటుంబానికి అండగా ఉండాలని, వారి పిల్లల చదువులు మధ్యలో ఆగకూడదని వారి కుటుంబానికి అండగా ఉండాలని తెలియజేయాలని సూచించడం జరిగిందన్నారు. ఎర్రి నాయుడు కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అండగా ఉంటారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలిశెట్టి సత్యనారాయణ, సేవాదల్ కన్వీనర్ వన్ రెడ్డి సతీష్కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీలో అత్యంత కీలకంగా వ్యవహరించే వ్యక్తి మన మధ్య లేరని చెప్పడానికి మాటలు రావడం లేదన్నారు. తన సొంత ఊరు చీడిగుమ్మలలో కూడా పార్టీలతో సంబంధం లేకుండా చాలామందికి సహాయ సహకారాలు అందించారన్నారు. అంతేకాకుండా దేవాలయాల కూడా తన వంతు సహాయం చేశారన్నారు. భీమిలి నాయకుడు బివి.కృష్ణయ్య మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీని బలోపేతం చేసే వారిని మరింత ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గంటూ మృతి చెందటం బాధాకరమన్నారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం సొంత ఊరు అయినా సరే జిల్లాలో క్రియాశీలక ఈ పాత్ర పోషించే వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలం నాయకులు రేగుపండ్ల శివ, లింగంపేట బాబ్జి, నాతవరం మండలం నాయకులు వెంకటరమణ, నర్సీపట్నం టౌన్ నాయకులు కొప్పాక కళ్యాణ్, మారిశెట్టి రాజా, నాగు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భారత్- రష్యా బంధం సుస్థిరం

విజృంభిస్తున్న వేళ గతేడాది ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 17 శాతం తగ్గింది. అయినప్పటికీ ఈ ఏడాది తొలి తొమ్మిది మాసాల్లోనే అది 30 శాతం పెరిగింది. ఇంధనం, అంతరిక్ష రంగంలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయి. వీటితో పాటు మిలిటరీ, సాంకేతిక రంగాల్లోనూ పూర్తి సహకారంతో కలిసి ముందుకెళ్తున్నాం' అని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఇవే కాకుండా అంతర్జాతీయ విషయాలపైనా ఇరుదేశాల సహకారం కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదులకు నిధులు, డ్రగ్స్ సరఫరా వంటి ఉగ్రవాదానికి సంబంధించిన అన్ని అంశాలపై ఇరు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నాయని పుతిన్ గుర్తుచేశారు. అందుకే అఫ్గానిస్థాన్లో నెలకొన్న పరిస్థితులపైనా సర్వసాధారణంగానే రెండు దేశాలు ఆందోళన చెందుతున్నట్లు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. ఇక సైనిక రంగంలో సహకారంపై మాట్లాడిన పుతిన్.. ఇప్పటికే భారత్, రష్యా భూభాగాల్లో సంయుక్తంగా సైనిక విన్యాసాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

## ఓటీఎస్ పేరుతో పేదల బలవంతపు వసూళ్లు

తిప్పడం జగన్కు అలవాటైందని ఎద్దేవా చేశారు. తప్పుడు కేసులు పెడితే ప్రజలు భయపడతారని అనుకుంటున్నారా? అని మండిపడ్డారు. "ఇళ్ల మీదున్న రుణాన్ని మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో జగన్ హామీ ఇచ్చి మాట తప్పారు. వైద్యానికి దాచుకున్న సొమ్మును ఓటీఎస్ కోసం వసూలు చేస్తారా? బొబ్బిలిలోని ఓటీఎస్ బాధిత కుటుంబానికి తెదేపా అండగా ఉంటుంది. ఆ బాలుడికి వైద్య ఖర్చులు తెదేపానే భరిస్తుంది. పులిచింతల ప్రాజెక్టు కోసం భూములిచ్చి పునరావాసంలో భాగంగా ఇళ్లు తీసుకున్న పేదల నుంచి ఓటీఎస్ వసూలు చేస్తారా? గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అవినీతిమయంగా మార్చారు. రిజిస్ట్రేషన్లు సబ్ రిజిస్ట్రార్లే చేయాలి. ఎవరు పడితే వారు రిజిస్ట్రేషన్ చేయడం కుదరదు. ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ డాక్యుమెంట్లను వైకాపా రంగుల్లో ఇస్తారా?ఈ సీఎం భూమి ఇచ్చారా..? రుణం ఇచ్చారా..? నిర్మాణానికి ఖర్చులు ఇచ్చారా? ఎన్టీఆర్ కట్టించిన ఇళ్లకి ఇప్పుడు డబ్బులు వసూలు చేయడమేంటి. తప్పనిసరి కాదంటూనే ఓటీఎస్ పేరుతో ఒత్తిడి తీసుకొచ్చి సొమ్ము వసూలు చేస్తున్నారు" అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణాన్ని పట్టించుకోలేదు

రాజధాని అమరావతి ప్రాంతంలో తాము నిర్మించతలపెట్టిన అంబేడ్కర్ విగ్రహ నిర్మాణాన్ని వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. విగ్రహ నిర్మాణం కోసం తెదేపా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను కూడా రద్దు చేశారని మండిపడ్డారు. అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి తమ ప్రభుత్వ హయాంలో 20 ఎకరాల భూమి కూడా ఎంపిక చేశామన్నారు. దేశానికే ఆదర్శమైన నిర్ణయాన్ని తాము తీసుకుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆక్షేపించారు.

## పోలవరం నీటి పారుదల పనులకే నిధులు

ఇరిగేషన్ విభాగానికి అయ్యే ఖర్చు మొత్తం 35,950 కోట్లకు మాత్రమే ఆమోదం తెలుపుతూ మార్చి 2020న నివేదికను సమర్పించింది. దీనిపై పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) తుది సిఫార్సుల అనంతరం ఇన్వెస్ట్మెంట్ క్లియరెన్స్ తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

2014 ఏప్రిల్ 1 నుంచి పోలవరం ప్రాజెక్ట్లో ఇరిగేషన్ విభాగం పనులకు అయ్యే వ్యయాన్ని నూరు నూరు శాతం భరించడానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తదనుగుణంగా పోలవరం పనుల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చుకు సంబంధించిన బిల్లులను పీపీఏ, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించి, సిఫార్సు చేసిన మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి రీయంబర్స్ చేస్తున్నట్లు చెప్పారు. 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ పనులకు సంబంధించి 11,600 కోట్ల రూపాయలను రీయంబర్స్ చేసింది. అదనంగా మరో 711 కోట్ల రూపాయల రీయంబర్స్మెంట్ కోరుతూ ఇటీవలే పీపీఏ, సీడబ్ల్యూసీ సిఫార్సు చేసినట్లు మంత్రి చెప్పారు.

కాచ్ ద రైన్ క్యాంపెయిన్ కింద ఏపీలో 7 లక్షల 97 వేల పనులు...

జలశక్తి అభియాన్: కాచ్ ద రైన్ క్యాంపెయిన్ కింద ఆంధ్రప్రదేశ్లో ఇప్పటి వరకు 7 లక్షల 97,502 పనులు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. జలశక్తి అభియాన్ ప్రారంభించిన ఈ క్యాంపెయిన్ కింద జల సంరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, సాంప్రదాయ నీటి వనరులు, చెరువుల పునరుద్ధరణ, బోరు బావుల పునరుద్ధరణ, వాటర్షెడ్ డెవలప్మెంట్, అడవుల పెంపకం, శిక్షణా కార్యక్రమాలు, కిసాన్ మేళాల నిర్వహణ వంటి పనులను దేశ వ్యాప్తంగా చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### కె.కె.ఆర్ ట్రోఫీ బాక్సింగ్ పోటీలు ప్రారంభించిన మంత్రి అవంతి



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : డిసెంబర్ 8తేదిన ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మెన్ కె కె రాజు జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కె కె ఆర్ ట్రోఫీ జిల్లా స్థాయి మెన్ బాక్సింగ్ పోటీలు ఉమెన్స్ కాలేజీ ఎదురుగా సెంట్రల్ పార్క్ వద్ద సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక మరియు క్రీడా శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు(అవంతి ) మరియు ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖ డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ హెూనరబుల్ ఛైర్మెన్ కె కె రాజు, సోమవారం అన్ని వెయిట్ లలో కలిపి 36 పోటీలు జరుగుతాయని ముడురోజులు పాటు ఈ పోటీలు జరుగుతాయని 8వ తారీఖున ఫైనల్ పోటీలు నిర్వహించి గెలిచినవారికి షిల్డ్స్ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మంత్రి అవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రీడాల్లోకూడా యువత రాణించాలనే ఉద్దేశ్యంతో శ్యాప్ ద్వారా సీఎం టోర్నీలు , క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని యువతకు ఎంతో సపోర్ట్ గా వుంటున్నారని తెలిపారు.. అలాగే కె కె రాజు మాట్లాడుతూ విశాఖపట్నం బాక్సింగ్ క్రీడకు ప్రసిద్ధి అని ముఖ్యమంత్రి గారుకూడా విశాఖపట్నం లో అకాడమీ ఏర్పాటు చేసే ఆలోచనవుందని తొందరలోనే అకాడమీ ఏర్పాటు చేస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్,ద్రోణచార్య వెంకటేష్,ధ్యాన్చంద్ అవార్డు గ్రహీత ఉష,ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ నీలి రవి,మామిడి శ్రీనివాస్,ఎన్టీ రామారెడ్డి నాయన గోవింద్ రెడ్డి, రాజు,మామిడి శ్రీనివాస్, ఎన్ టి రామారెడ్డి, రాజశేఖర్, గోవింద్ రెడ్డి,సాయి, నర్సింగ్, మారుతీ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



గాజువాక (విజయభాను న్యూస్) : 87వ వార్డ్ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో 87 వ వార్డు లోఉన్న కణితి అంబేద్కర్ కాలనీ లో ప్రపంచ మేదవి భారతరత్న,డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 65 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరగింది. సోమ వారం జరిగిన ఈ కార్యక్రమం లో అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళు లర్పిం చారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో...

87వార్డ్ వైఎస్సార్ సీపీ నాయకులు ముద్దపు దామోదర్,ప్రగడ శ్రీనివాస్,దగ్గపు దానప్పలు, గాలి ఆనంద్, సబ్బ వరపు ఈశ్వర్ రావు, గిరడ అప్పన్న,పావడ సీను, బుజ్జీ,పావడ రమణ మూర్తి, శ్రీకాంత్, గణేష్, బొండా గోవిందా రాజులు, శ్రీను, జజూల శ్రీను, యువకులు పాల్గొన్నారు.

# జోగుంపేటలో అంబేద్కర్‌కు ఘన నివాళ్లు



అంబేద్కర్‌కు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా గొలుగొండ మండలం జోగుంపేట జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ జువ్వల లక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జోగంపేట గ్రామ పెద్దలు అంబేద్కర్ సంఘం సభ్యులు జై భీం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అదే విధంగా బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్ర హానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జైభీమ్ నినాదాలతో నివాళులు



విశాఖట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగర కాంగ్రెస్ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో...

విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షులు గొంప గోవిందరాజు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జి.ఏ.నారాయణ రావు, గుత్తుల శ్రీనివాస్, సిటీ మహిళా ప్రెసిడెంట్ దేవర సునంద దేవి గారు, బమ్మిడి గంగాధర్ గారు, సోడదాసి సుధాకర్, ఐఎన్‌టియుసి తమ్మి నాయుడు, తోట వాసుదేవ రావు, అప్పల నాయుడు, కోడిబాని పరదేశి. వి.గోవింద్, కస్తూరి వెంకట రావు, శేషం శ్రీనివాస్, కె.అప్పారావు, ఈశ్వరరావు, మామిడి వరహాలమ్మ, సీనియర్ నాయకులు వి.సత్య నారాయణ రాజు, శ్రీనివాస్, బ్రహ్మం మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శాస్త్ర అధ్యయనానికి వారధిగా భాష నిలుస్తోంది

## సెంచూరియన్ వర్సిటీ చాన్సలర్ డాక్టర్ డి.బి పట్నాయక్



పట్నాయక్‌ను సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : శాస్త్ర అధ్యయనానికి వారధిగా భాష నిలుస్తోందని సెంచూరియన్ వర్సిటీ చాన్సలర్ డాక్టర్ డి.బి పట్నాయక్ అన్నారు. సోమవారం ఆయన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం తెలుగు, హిందీ, ఇంగ్లీషు విభాగాల ఆచార్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆచార్యులనుద్దేశించి మాట్లాడుతూ విభిన్న శాస్త్రీయ అంశాలు అధ్యయనం చేయడానికి, అవగాహన పొందడానికి భాష ఒక మాధ్యమంగాన నిలచిందన్నారు. తల్లి గర్భంలో ఉన్న నాటి నుంచి శిశువులో భాష వికాసం ఆరంభం అవుతుందన్నారు. భాషను వారధిగా చేసుకుని వ్యక్తుల మధ్య భావాల మార్పు సాధ్యపడుతోందన్నారు. భాష, కమ్యూనికేషన్ పరస్పరం ఆధారితమైన అంశాలుగా నిలుస్తాయన్నారు. నేటి సమాజంలో పిహెచ్‌డి డిగ్రీల ప్రమాణాలు క్షీణించడం బాధాకరమన్నారు. దీనికి బాధ్యులుగా ఆచార్యులనే తాను నిందిస్తానన్నారు. పిహెచ్‌డి విద్యార్థులు తప్పనిసరిగా పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంగ్రహించడం, తమ పిహెచ్‌డి థీసిస్‌ను తామే రాసుకునే విధంగా ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. భాష శాస్త్రాలను నేటి సాంకేతికతతో మిళితం చేస్తూ బలోపేతం చేసే దిశగా కృషిచేయాలని సూచించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విలువల వ్యవస్థను నిర్మించడం కేవలం భాషతోనే సాధ్యపడుతుందన్నారు. అటువంటి బాధ్యత ఆచార్యులపై ఉందన్నారు. ఇటీవల ఒరిస్సాను సందర్శించిన ముఖ్యమంత్రి భాషా పరిరక్షణ దిశగా చర్చలు జరిపారన్నారు. దీనిలో భాగంగా ఒరిస్సాలోని వర్సిటీలో తెలుగు చెయిర్, ఏపీలో ఒరిస్సా చెయిర్ ఏర్పాటు చేయనున్నారన్నారు. కార్యక్రమంలో సెంచూరియన్ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య జి.వి.ఆర్ బాబు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పట్నాయక్‌ను వర్సిటీ తరపున వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

# 18 మంది రైతులకు రూ.9.65 లక్షల రుణాలు అందజేత



కొయ్యూరు (విజయభాను న్యూస్) : నర్సీపట్నం పిఎసిఎస్ బ్రాంచ్ నందు కొయ్యూరు మండలానికి చెందిన 18 రైతులకు కొయ్యూరు పీఏసీఎస్ చైర్మన్ అప్పన గజ్జయ్య దొర కొత్త రుణాలు మంజూరు అందజేశారు. 18 మంది రైతులకు 9,65,000 రూపాయలు కొత్త రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలపై దృష్టి సారించాలి

## వర్సిటీలో ప్రారంభమైన అధ్యాపకుల అవగాహన తరగతులు



.అవగాహన తరగతుల్లో అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రెక్టార్ ఆచార్య కె.సమత

ఏయూ (విజయభాను న్యూస్) : విశ్వవిద్యాలయంలో బోధనతో సమాన ప్రాధాన్యత కల్పిస్తూ పరిశోదనలపై ఆచార్యులు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. సోమవారం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నూతనంగా డిగ్రీ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయానికి వచ్చిన ఆచార్యులకు నిర్వహిస్తున్న అవగాహన తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వ్యత్యాసం ఉంటుందన్నారు. దీనికి అవగతం చేసుకుంటూ పరిశోధనాసక్తితో పనిచేయాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు పరిశోధన కేంద్రాలుగా నిలుస్తాయని, వర్తమాన అంశాలు, నూతన సాంకేతికతలు, సమాజ అవసరాలకు అనుగుణంగా పరిశోదనలు సాగాలని తెలిపారు.

ప్రత్యేక అతిథి ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడుతూ....

ఉత్తమ బోధన విధానాలతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన జరపాలని అన్నారు.

కార్యక్రమంలో మానవ వనరుల విభాగం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్ రాజేంద్ర కర్మార్కర్‌లను సత్కరించారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

### విజయభాను ప్రతినిధితో ఎఇ శరగడం జగదీష్



పరవాడ (విజయభాను న్యూస్) : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుంది అని అర్ ఇసియస్ లంకెల పాలెం సెక్షన్ ఎఇ శరగడం జగదీశ్వరావు తెలిపారు. సోమ వారం అయన విజయభాను ప్రతినీధితో మాట్లడుతూ అర్ ఇసియస్ విద్యుత్ వినియోగదారులకు నేడు లంకెలపాలెం నుండి పెదముసిడివాడ సబ్ స్టేషన్ పరిధిలో లో 33 కెవి మెయింటెనెన్సు కారణంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 నిమిషములకు వరకు పెదముసిడివాడ, కన్నూరు ,మంత్రి పాలెం, లంకెలపాలెం, గంజి పేట,వినాయక నగర్, శ్రీ రామ్ నగర్ కాలనీ, గొల్లపేట, ఇమ్రపాలెం, గొన్న వాని పాలెం మరియుఫార్మాసిటీ కాలనీ లోని గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని అన్నారు. కావున వినియోగ దారులు అందరూ ఈవిషయాన్ని గమనించాలానీ ఈ సందర్భంగా ఎఇ శరగడం జగదీశ్వరావు కోరారు.

# హక్కుల సూర్యుడు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్

### - దేవరాపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : కోట్లాది మంది భారతీయుల జీవితాల్లో వెలుగులు నింపిన హక్కుల సూర్యుడు, ప్రపంచ మేధావి,భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తహసీల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కర్ రావు అన్నారు. స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం 65వ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీలో,నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు తనయుడు బూడి వెంకటేష్ మాట్లాడుతూ ఈ దేశంలో కుల నిర్మూలన కోసం ఆర్థిక, రాజకీయ,సామాజిక, అసమానతలను నిర్మూలించి, సమ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. తెనుగుపూడి గురుకుల పాఠశాలలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, చైర్మన్ ఉల్లి శ్రీను ఉపాధ్యాయ సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, కె.వి. రమణ, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి.చంద్రశేఖర్, ఏ. శ్రీనివాసరావు, వీఆర్వోలు బి. నాగేశ్వరరావు, నూకరాజు, కొరుప్రోలు శ్రీను, బండారు దేముడు నాయుడు, సబ్బవరపు రాజబాబు, వార్డ్ మెంబర్ కాటపల్లి సృజన, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ గింజల సేకరణ ప్రారంభం

డుంబ్రిగుడ (విజయభాను న్యూస్) : మండలంలో కాఫీ పిక్కల సేకరణ సీజన్ ప్రారంభమైంది. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో కాఫీ పిక్కల దిగుబడి బాగానే ఉందని గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా డిసెంబరు నుంచి మార్చి నెలాఖరు వరకు కాఫీ సీజన్ కొనసాగుతుంది. కాఫీ పిక్కల సేకరణ మొదలుకుని వాటిని పల్పింగ్ చేసి ఎండబెట్టి మార్కెటింగ్ చేసే వరకు గిరిజనులు బిజీగా ఉంటారు. అయితే కాఫీ పిక్కలు మార్కెటింగ్ చేసే విషయంలో ప్రభుత్వపరంగా సరైన ప్రణాళిక లేక ఆశించిన మేరకు గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు అంటున్నారు. ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయివేటు వ్యాపారులకు విక్రయించుకోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


**IN THE HONOUBLE COURT OF II nd SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**OS. 35/2018 IA. 547/2018**

**Between :**

**Garikina Lakshminarayana** ...**Plaintiff**

**And**

**R1 Vaddadi Mani**

**R2 Vaddadi Kalyani Ganesh**

**R3 Vaddadi Gayathri Bhavani** ...**Respondents**

**NOTICE**

**R2 Vaddadi Kalyani Ganesh,**
**S/o.Trinadha Rao(Late)**
**D.No.44-31-81/271**
**Suri Babu Nagar, Lakshmi Nagar,**
**Kailasapuram**
**Visakhapatnam.**

Take notice that the above OS.35/2018, IA.547/2018 filed by the plaintiff has instituted the above suit against your are here by summoned to appear in the above court in persons(or) through pleader duly instructed and this matter stand posted **22-12-2021 at 10.30 AM** for your appearance in default of your appearance on that day. The suit will be heard and determined in your absence on the material available in the court.

**Thadi Padmanabha Swamy**
**M.A.LLB., Msw B.ed**
**4-229; Sundar Nagar,**
**Old Dairy Form,**
**Visakhapatnam- 530040.**
**Cell No.9381222094.**

Visakhapatnam
06-12-2021



**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGEAT : VISAKHAPATNAM**

**I.P. 62/2019**

**Between :**

Medasani Ranga Venkata NAgendra @ Nani ...Petitioner

**And:**

Vogulu Anil and 7 others ...Respondents

**NOTICE**

**To,**

**Respondent No.1:**

**Vogulu Anil,** S/o. Late Babu Rao,
Hindu, Aged 39 years ,R/at. Flat No.102, SS Garden,
Medicover Hospital previously (Pradhama Hospital),
MVP Colony, Visakhapatnam.

Please take notice that the above named petitioner has instituted the above case against you for seeking Adjudicate the petition as an Insolvency U/S.7 of Provincial Insolvency Act-1920 and other reliefs, and the matter stands posted to **20-12-2021** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M**. to answer the all material questions failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**S. RAVINDRA KUMAR,**
**S. PRADEEP KUMAR**
Advocates
# 39-16-35, Madhavadhara Main Road,
Visakhapatnam.
**Cell: 7799623944, 9849908969**



**IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGEAT : VISAKHAPATNAM**

**O.S.1672/2019**

**Between :**

**Canara Bank,** Dwaraka Nagar Branch,
Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff-Bank

**And**

M. Kameswara Rao & Another …Defendants

**SUMMONS**

**To,**

**D-1 : M. Kameswara Rao,** S/o. M. Venkata Raju,
D.No. 10-36-7, Flat No.304, RRG Apartment, Ram Nagar,
Visakhapatnam-530002.

**D-2 : M. Rajeswari,** W/o. M. Kameswara Rao,
D.No. 10-36-7, Flat No.304, RRG Apartment, Ram Nagar,
Visakhapatnam-530002.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **15-12-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **15-12-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**P. NAGINI,**
Advocate
Visakhapatnam.
**Cell : 9848521975**

# విజయభాను సంపాదకీయం

## పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హెగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయ బడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### - దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



పూర్ణామార్కెట్ (విజయభాను న్యూస్) : అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. దక్షిణ నియోజకవర్గం తాడి వీధిలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గణేష్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ కోర్పరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ,వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ కార్యదర్శి సోడిశెట్టి దుర్గారావు, డిఎస్పీ కాళిదాసు, కెజిహెచ్ మాజీ సూపరిండెంట్ డాక్టర్ అర్జున,సిఐ లూథర్ బాబు లు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వాసుపల్లి, జాన్ వెస్లీ, దుర్గారావు, లూథర్ బాబు మాట్లాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సమత మమతల స్థాపనకు, సమాజంలో అసమానతలు తుడిచిపెట్టేందుకు రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ ఆశయాలను పుణికి పుచ్చుకుని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం, వైసీపీ నాయకులు కోన శంకర్, ఎర్రబిల్లి ప్రభాకర్,అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు భూపతి, కార్యదర్శి కోన సూర్యప్రకాష్,డాక్టర్ చలపతి, డాక్టర్ వి వి రావు, సంస్థ సభ్యులు ఆతవ కుమార్,రాజేష్,గణేష్,చెల్లిబాబు,శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో పాల్గొన్న దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రుల ఆరాధ్య దైవం, ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేలుపు, విశాఖ ప్రజల కల్పవల్లి బురుజుపేట లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు తేది 05-12-2021 నుండి 02-01-2022 వరకు జరుగును. శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా మొదటి పూజ కు హాజరగుచున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అందరినీ కాచి కాపాడి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరటం జరిగింది. ఈ పవిత్ర మార్గశిర మాసోత్సవములలో అమ్మవారిని దర్శించి, అమ్మవారి కరుణాకటాక్ష వీక్షణములకు పాత్రులుకావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆలయ అధికారులు మాధవి, వెంకటరమణ, రాంబాబు మరియు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జెర్రిపోతుల ప్రసాద్, దసమంతుల మాణిక్యాలరావు, మాన్యాల శ్రీనివాస్, ముజేబుఖాన్, బేహారా వెంకటరత్నం, అరుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాలు పరిశీలించిన జెడ్పీ చైర్‌పర్సన్



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలంలో జవాధ్ తుఫాను ప్రభావిత పంట నష్ట ప్రాంతాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ సోమ వారం పరిశీలించారు. వివిధ గ్రామాలను సందర్శించి జవాద్ తుఫాన్ కారణంగా ముంపుకు గురైన పంట నష్టాన్ని గుర్తించాలని ఆదికారులకు సూచించారు. స్వయంగా పంట పొలాల్లో దిగి పరిశీలించి పంట వివరములు నమోదు చేసి, రైతులు నష్టపోకుండా చూడాలని ఆదికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలరాజు, ఎం.పి.డి ఓ సూర్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి వెంకటేష్, ఎం.పి.పి కడియాల పద్మ ప్రకాష్, కవిటి మేజర్ పంచాయతి సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, ఎం.పి. టి.సి పూడి నీలచలం తదితరులు పాల్గొన్నారు.

## మూలా నక్షత్రం సందర్భంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం (విజయభానున్యూస్ ) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ సత్యదేవుని తొలి పావాంచ వద్ద కొలువై యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున అనగా సోమవారం చండీ హోమం ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గంటలకు ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి, అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల. ప్రసాద్, ఆలయ అర్చకులు ప్రయాగ.రాంబాబు,వడలి.నరసింహమూర్తి మరియు వేద పండితులు తదితరులు హోమంను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. పండితులు గణపతి పూజ,పుణ్యాహవాచనము అనంతరం అమ్మవారికి చండీ,సప్తపతి పారాయణములు, మూల మంత్ర జపములు పఠించారు.అనంతరం 11 గంటలకు పవిత్ర హోమ గుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## 19 న ఎస్పీ బాలు గాన స్మృత్యాంజలి

### - హాజరు కానున్న ఎస్పీ శైలజ
### - పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ హరి వెంకట కుమారి,ఏం ఎల్ సీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : ఇటీవల రాష్ట్రంలో సంభవించిన తుఫాన్ వరద బాధితుల సహాయార్థం సినీ నేపథ్య గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాన స్మృత్యాంజలి శీర్షికన సినీ సంగీత విభావరి కి సంభందించిన పోస్టర్ ను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ కలిసి సోమవారం సాయంత్రం మేయర్ ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా యాక్మీ అధ్యక్షుడు పాలమర శెట్టి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 19 న సాయంత్రం 6 గంటలకు మద్దిల పాలెం కళా భారతి ఆడిటోరియం లో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నామన్నారు. ఈ విభావరిలో సినీ గాయకులు ఎస్పీ శైలజ, ఎం.రాము కలిసి ఎస్పీ గానం చేసిన పలు గీతాలు ఆలపిస్తారు తెలిపారు. గత నెలలో భీభత్సం సృష్టించిన వరద భాదితుల సహాయ నిధి గురించి ఏర్పాటు చేస్తున్నట్టు యాక్మి ప్రతాప్ వివరించారు. మరిన్ని వివరాలకు 9110798972 నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, నిర్వాహకులు పి.ఆనంద కుమార్, పర్విష్, కౌశిక్ లు పాల్గొన్నారు.




# మైనర్ బాలికలపై.....కీచకుడు పంజా...!

### -మాయ మాటలతో చిన్నారులపై అఘాత్యాలు..? -రౌడీ షీటర్ దోమాన చిన్నారావుకు దేహశుద్ధి

ములగాడ : సేవా ముసుగులో మైనర్ బాలికలకు మాయమాటలు చెప్పి కీచక పర్వానికి తెరతీశాడు ఓ రౌడీ షీటర్. అభం శుభం తెలియని చిన్నారులను విద్యా సామాగ్రి ఇస్తానని ఆశ చూపి ఏకంగా లైంగిక కార్యక్రమాలకు తెగబడ్డాడు. విషయం పొక్కడంతో పబ్లిక్గా నడిరోడ్డుపై బాధితుల తల్లిదండ్రులు ప్రజలు రౌడీ షీటర్ కు దేహశుద్ధి చేశారు. సభ్యసమాజం తలదించుకునే ఈ సంఘటన మల్కాపురం పోలిస్టేషన్ పరిధి ప్రకాష్ నగర్ జివిఎంసి పాఠశాల వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే....... మల్కాపురం ప్రకాష్ నగర్ జివిఎంసి పాఠశాలలో పరిసర ప్రాంతాలకు చెందిన బాలికలు మూడు,నాలుగు, ఐదు, ఆరవ, తరగతిలో చదువుతున్నారు. ఇదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ దోమాన చిన్నారావు సేవా ముసుగులో అభం శుభం తెలియని కొంతమంది మైనర్ బాలికలకు చదువుకునే సామగ్రిని ఇస్తానని మాయమాటలు చెప్పి వారిపై అసభ్యకరంగా ప్రవర్తించి అఘాత్యాలకు పాల్పడుతున్నాడు. అయితే ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పేందుకు భయపడ్డ పిల్లలు తొలిత ట్యూషన్ టీచర్ కు తెలియజేయగా ట్యూషన్ టీచర్ చిన్నారుల తల్లిదండ్రులకు, జీవీఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రధానోపాధ్యాయుడు రౌడీ షీటర్ దోమాన చిన్నారావును పాఠశాలకు పిలిపించి అడగగా తాను ఏం చేయలేదని తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పి బయటికి వెళ్తున్న తరుణంలో పాఠశాల బయట ఉన్న బాధిత పిల్లల తల్లిదండ్రులు దోమాన చిన్నారావును నిలదీశారు. తప్పించుకునేందుకు దోమాన చిన్నారావు ప్రయత్నించగా స్థానికులు దేహశుద్ధి చేశారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న మల్కాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చిన్నారావును అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు. మల్కాపురం సీఐ దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం ఎస్ఐ లక్ష్మి తెలిపారు. సేవా కార్యక్రమాల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ దోమాన చిన్నారావును కఠినంగా శిక్షించాలని మహిళలు, పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**ట్రస్ట్ ముసుగులో......** రౌడీ షీటర్ దోమాన చిన్నారావు మల్కాపురం జనతా కాలనీ నివాసముంటూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అక్రమంగా మద్యం అమ్ముతున్నాడనే ఫిర్యాదు మేరకు అప్పట్లో మల్కాపురం పోలీసులు దోమాన చిన్నారిపై కేసు నమోదు చేసేందుకు ప్రయత్నించగా పోలీసులపై దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణపై చిన్నారావు పై కేసు నమోదు తో పాటు రౌడీషీటర్ కూడా తెరిచినట్లు సమాచారం. ఇదిలా ఉండగా దోమాన చిన్నారావు చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సమాజంలోని రాజకీయ నాయకులకు, జర్నలిస్టులకు, న్యాయవాదులకు, ఉపాధ్యాయులకు, పలు విభాగాలకు చెందిన ప్రముఖులకు సన్మానాలు సత్కారాలతో పాటు పేదలకు అవసరమగు సామగ్రిని, ఆర్థిక అవసరాలను తీర్చుతూ సమాజంలో పెద్దమనిషిగా చలామణి అవుతున్నాడు. అయితే నాణానికి ఒక వైపు ఇలా ఉండగా.. మరోవైపు సమాజ సేవ ముసుగులో ప్రముఖుల బలహీనతలను, ముఖ్యంగా జర్నలిస్టుల బలహీనతలను ఆసరా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు కోకొల్లలు. తాను చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు తరచూ పత్రికల్లో రావడంతో తనకు సమాజంలో మంచి పేరు ఉందనే ఆలోచనతో ఈ చీకటి కార్యకలాపాలకు తెర తీస్తున్నట్టు ప్రచారం చక్కర్లు కొడుతున్నాయి. ఏది ఏమైనా ఇటువంటి నీచ బుద్ధి కలిగిన వారికి చట్టపరమైన కఠిన శిక్షలు అమలు చేయాలని, సంఘ బహిష్కరణ చేయాలని ప్రజా సంఘాలు, మేధావులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



# కొయ్యూరులో అంబేద్కర్‌కు ఘన నివాళ్లు



కొయ్యూరు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు సోమవారం కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం ఎంపిడిఒ కార్యాలయం వద్ద కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్, మండల వైసిపి పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి బడుగు రమేష్ మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అన్నారు. దేశంలో అన్ని మతాలు, తెగలు ,దళితులు, గిరిజనులు వెనుకబడిన కులాలు, తదితర వర్గాలకు న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాడి సత్యనారాయణ, సర్పంచులు ఫోరం అధ్యక్షులు రేగటి ముసిలినాయుడు, గాడి అచ్చిరాజు, బండి సుధాకర్, గోకిరీ చిన్న, బాలారం బుజ్జి, శీతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటిఎస్ పేరుతో పేదల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు

*- అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణుల నిరసన*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఓటీఎస్ పేరుతో ప్రభుత్వం పేదల నుంచి వసూళ్లకు పాల్పడటానికి నిరసనగా విశాఖ డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాబా గార్డెన్స్ వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పిస్తూ అనంతరం విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రామారావు, నగర టీడీపీ నేతలతో కలసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ పేదల ఇళ్లపైఓటీఎస్ విధించడం ఘోరమన్నారు. ఓటీఎస్ కడితేనే పథకాలు అమలు చేస్తామని వైసీపీ నాయకులు, అధికారులు పేదలను ఒత్తిడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓటీఎస్ కట్టకపోతే ..పథకాలు నిలిపివేస్తామని వాలంటీర్ల బెదిరించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమం లో రాష్టపార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్, గొలగాని వీరారావు,పాడుగు కుమార్, గనగల్ల సత్య, విల్లూరి చక్రవర్తి, దసన సత్యనారాయణ, అబ్దుల్చిన్న రెహ్మాన్, యళ్లపు శ్రీనువాసు, మధు, తాతినేని శ్రీనివాసరావు, బంగారు రవిశంకర్, బుచ్చా రామిరెడ్డి,బంటుపిల్లి సూర్య నారాయణ, మున్నం బాలాజీ,కేదారలక్ష్మి, కొనాడ చిన్న, సారిపల్లి మహేష్,మొహమ్మద్ గౌస్, రహంతుల్లా, వెంకట్, ఊరుకుటిగణేష్, పెద్దాడ పైడిరాజు,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

## పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన సిజిఎం దివాకర్ కౌశిక్



పరవాడ (విజయభాను న్యూస్) : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 65వ వర్ధంతి ఎన్టీపిసిలో అంగరంఘ వైభవంగా జరిగింది. ఎన్టిపిసి సింహాద్రి యస్ సియస్‌టి అసోసియేషన్ వై రమేష్ (ప్రధాన కార్యదర్శి) ఎ వెంకటేశ్వరరావు (ప్రెసిడెంట్) మరియు అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో సిజిఎమ్ దివాకర్ కౌశిక్ ఘన నివాళులర్పించారు. అనంతరము అయన మాట్లడుతూ బారత రాజ్యంగం సృష్టికర్త డాక్టర్ బిఅర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిఎమ్ ఒఅండ్ ఎమ్ జిసి చౌకస్ మరియు అన్ని డిపార్ట్మెంట్స్ హెచ్ ఒడియస్ ,పిఅర్వో మల్లయ్య తథితర్లు పాల్గోన్నారు.

# నేటి నుండి ఎన్‌జిఓ ల ఆందోళన

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర, జిల్లా జె ఏ సి సూచన లను అనుసరించి మంగళవారం నుండి ఎన్ జి ఓ ల ఆందోళన కార్యక్రమం ను నిర్వహించ నున్నట్లు భీమిలి తాలూకా యూనిట్ జె ఏ సి అధ్యక్షులు ఎం ఈశ్వరరావు తెలిపారు. ఉద్యోగులు తమ ఉద్యోగ విధుల్లో భాగంగా ఈ నెల 7 నుండి 10 వ తేదీ వరకు మధ్యాహ్న భోజన విరామ సమయాల్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ,16 వ తేదీన అన్ని తాలూకా కేంద్రాలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు ధర్నా కార్యక్రమం ను నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్‌సి అమలు, పిఆర్‌సి రికమెండేషన్ పత్రులను నాయకులకు అందజేయాలని, పెండంగ్ డి ఏ లను విడుదల చేయాలని, కాంటాక్ట్ ఉద్యోగు లను క్రమబద్ధీకరించాలని, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఇందులో కార్యదర్శి నూకరాజు ఉన్నారు.

# 9గురు మందుబాబులుకు రూ.5వేలు జరిమాన



పరవాడ (విజయభాను న్యూస్) : ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలి పరవాడపగత వారం పరవాడ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులు లను సోమవారం నాడు అనకాపల్లి హానరబుల్ కోర్టు స్పెషల్ రెండోవ క్లాస్ మేజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరుచగా 9 మంది వ్యక్తుల లో అనకాపల్లి కోర్టు వారు3 గురు కు 3000/- మరియు 6 గురు కు 2000/- చొప్పున జరియనా విదించడ మైనది అని పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్లు

విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఏడవ రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే విశాఖ జిల్లా జట్లను ప్రకటించారు. ఈనెల ఎనిమిది నుంచి అనంతపూర్‌లో జరగనున్న ఈ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులను జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు సునీల్ మహంతీ, కార్యదర్శి జి.భూషణరావు, ఉపాధ్యక్షుడు హనుమంతరావు, కోశాధిరాకి పరశురాములు తదితరులు అభినందించారు.

# మనసున్న మా 'రాజు' పాటలు సీడీ ఆవిష్కరణ



సీతమ్మధార (విజయభాను న్యూస్) :

వైఎస్‌ఆర్సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త మరియు నెడ్కెప్ చైర్మన్ కె. కె.రాజు జన్మదినోత్సవం సందర్భంగా 53 వ వార్డు నాయకులు సదరం జ్ఞనేశ్ మరియు ఉత్తర నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ సూర్య సంయుక్తంగా కె. కె.రాజు పై ప్రత్యేక గీతాలను రూపొందించారు. ఈ పాటల సి.డి ని సోమవారం ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో కె.కె రాజు మరియు 53 కార్పొరేటర్ బర్కత్ అలి,54 వ వార్డు అధ్యకుడు చల్లా ఈశ్వర రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జ్ఞానేశ్ మాట్లాడుతూ కే.కే రాజు మీద అభిమానంతో ఆయన బడుగు బలహీన వర్గాలకు ఉత్తర నియోజకవర్గ ప్రజలు చేస్తున్న సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా ఐదు పాటలూ ను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీలి రవి,బుస రామలక్ష్మి, జి.వి,రమణి,హనుమంతు రామారావు,జయ,రమణమ్మ ,సంపత్ కుమార్, గురుమూర్తి, ప్రతాప్,పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు అప్పలరాజు అధ్యక్షతన

# తామరం లో విగ్రహ రక్షణ క్షేత్రం ప్రారంభోత్సవం



విశాఖపట్నం జిల్లా (మాకవరపాలెం) (విజయభాను న్యూస్) చిన్న చిన్న విషయాలకే అంబేద్కర్ విగ్రహాలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో విగ్రహానికి రక్షణ కల్పించేందుకు వీలుగా సుమారు 40 వేల రూపాయలు ఖర్చు పెట్టి దాని చుట్టూ స్టీల్ రైలింగ్ ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బూకా అప్పల రాజు. సోమవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు అధ్యక్షత వహించారు.

ఈ కార్య క్రమంలో సర్పంచ్ గొంతిన చెల్లారత్నం, హరిబాబు, వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, కొయ్యూరు మండలం ఈవోఆర్‌డి బాల దొర, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ కొరివి సుందర్రావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్ల చంటిబాబు, స్టీల్ ప్లాంట్ మేనేజర్ అల్లంపల్లి వెంకట రమణ, మాజీ ఎంపీపీ కడారి కొండ, మాజీ సర్పంచ్ బూకా ముసిలి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, మాకవరపాలెం సర్పంచ్ అలంపలి శిరీష తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు.

### భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

# డా. బి.ఆర్.అంబేద్కర్ 65 వ వర్ధంతి కార్యక్రమం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం డా. బి.ఆర్.అంబెడ్కర్ 65 వ వర్ధంతి కార్యక్రమం బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడూరు సంజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పివిఎన్ మాధవ్ మరియు బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పార్టీ కార్యాలయంలో అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వివిఎస్ఎన్. కొప్పిశెట్టి, ఎస్ఆర్‌కెకెఎస్ జగపతి రాజా బహదూర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎస్.ధానేష్, కెఎన్‌పి. చక్రవర్తి, ములకలపల్లి ప్రకాష్, ఇ.విజయలక్ష్మి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పురుషులు, మహిళల కబడ్డీ ఇంటర్ కాలేజీ, ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్స్

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 8, 9 తేదీలలో ఆంధ్రా యూనివర్సిటీ పురుషులు, మహిళల కబడ్డీ ఇంటర్ కాలేజీ, ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్స్ భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించనున్నట్లు ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ మోహన్ ఒక ప్రకట నలో తెలిపారు. పోటీలో పాల్గొనేవారు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ నుండి ఎలిజిబిలిటీ ఫారం ను సమర్పించవలెననీ అన్నారు. మరిన్ని వివరాలకు టోర్న మెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. పి. గౌరీ శంకర్ ఫోన్ 9 4418 52151 నెంబర్ ను సంప్రదించగలరనీ తెలిపారు.

### కొండ గుడి భక్తుల కోసం...

# వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు

*- మహా అన్నప్రసాద వితరణ - మాస్కులు, తాగునీరు పంపిణీ..*




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వన్టౌన్ మేరీమాత ఉత్సవాలకు విచ్చేయనున్న కొండ గుడి భక్తులకు కోసం.. వివేకానంద సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేపట్టనుంది... సేవా కార్యక్రమాలు సంబంధించిన.. బ్యానర్లు, గోడ పత్రికలు, కరపత్రాలను సంస్థ సభ్యులు ఈ రోజు విడుదల చేశారు. కరోనా నిబంధనలు పాటిస్తూ.. మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనుంది. డిసెంబర్ 8 ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్విరామంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో పాటు భక్తులకు మాస్కులు, తాగునీరు ప్యాకెట్లు పంపిణీ చేస్తారు. భక్తులు సామాజిక దూరం పాటిస్తూ అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని వివేకానంద సంస్థ విజ్ఞప్తి చేసింది. సుమారు నాలుగు వేల మందికి అన్న ప్రసాదాన్ని అందజేస్తామని వెల్లడించింది. కొండ గుడి భక్తులకోసం పదేళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. దొడ్డ సత్యనారాయణ సూరాడ అప్పారావు, లోవరత్నం, సుజాత, భవాని, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం రూపుమాపడనికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశంలోని ప్రజల స్థితిగతులు తెలుసుకుని అందరికీ సమానత్వ హక్కులు ఉండాలని రాజ్యాంగం రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగర వైసీపీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎల్ఐసీ భవనం ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అంటరానితనం రూపుమాపడనికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. దేశంలో ఉన్న అనేక కులాలు, మతాలు, ప్రాంతాలు, విభిన్న సంస్కృతులను ఒక్కటి చేసేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. దేశంలో పేదరికం, ప్రజల సామాజిక స్థితిగతులు తెలిసిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని.. దళిత, బలహీన వర్గాలకు రాజకీయంగా, ఆర్ధికంగా, సామాజికంగా పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. వైస్సార్సీపీకి బీసీలు, దళితులు ఆత్మవంటి వారని మంత్రి అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా సమాజంలో ప్రతిఒక్కరూ తోటి మనుషుల పట్ల సేవాభావంతో ఉండాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని మంత్రి ఈసందర్భంగా అన్నారు. కార్యక్రమంలో భాగంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.

బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సదర్భంగా నగర ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ ఆధ్వర్యంలో విశాఖపట్నం, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల తో నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మహిళకు చీరాల పంపణి జరిగింది. ఈ కార్యక్రమా లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవంతి), నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి,శాసన సభ్యులు తిప్పల నాగి రెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్, ఎస్.ఎ రెహమన్, పంచకర్ల రమేష్ బాబు, చింతలపూడి వెంకట రామయ్య , రాష్ట్ర , జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మలు జి. వెంకట రావు (జి.వి) చొక్కాకుల లక్ష్మివెంకటరావు,బి జాన్ వెస్లీ, పి సుజాత సత్యనారాయణ, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి, పేర్ల విజయ చంద్ర, నడింపల్లి కృష్ణ రాజు , పార్టీ ముఖ్య నాయకులు ద్రోణం రాజు వత్సవ్, అల్లం పల్లి రాజ బాబు, సతీష్ వర్మ , రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి సతీష్,పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ, నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు యువ శ్రీ, ఎం.డి షరీఫ్ , రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటి సభ్యులు శ్రీ దేవి వర్మ , రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు రమణి , వార్డు ఇన్ చార్జులు కొణతాల భాస్కర్ రావు , వార్డు పార్టీ అధ్యక్షులు అక్కెల రమణ మూర్తి , ఎల్లాజీ తదితరలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంపై పార్లమెంట్‌లో పలు ప్రశ్నలను అడిగిన ఎంపీ మాధవి



మాట్లాడుతున్న ఎంపీ మాధవి

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంపై పలు ప్రశ్నలను పార్లమెంట్‌లో అరకు ఎంపి గొడ్డేటి మాధవి అడిగారు. 2020 జాతీయ విద్యా చట్టం ప్రకారం నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్(ప్రోగాం(ఐటిఈపి) ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఈ కోర్సులోని ఎంట్రీ, ఎగ్జిట్ విధానాలపై ప్రారంభ దశలో ఉన్న ఈ ప్రోగ్రాంని ఎన్ని చోట్ల అమలు చేస్తున్నారని అడిగారు. మాతృభాష ప్రాధాన్యత ఉందా లేదా అని, ప్రస్తుతం ఏ డిగ్రీలతో ఈ ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంను ప్రవేశ పెడుతున్నారని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. అనంతరం ఎంపి అడిగిన ప్రశ్నలకు కేంద్ర సహాయక కేంద్ర సహాయక విద్యాశాఖ మంత్రి డాక్టర్ సుభాష్‌సర్కార్ ఈ విధంగా వివరణ ఇచ్చారు. ఈ ప్రోగ్రాంలో పలు దశల్లో ఎంట్రీ, ఎగ్జిట్ ఉన్నాయని, అలాగే ప్రస్తుతం దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా 50 చోట్ల నిర్వహించడానికి కేంద్ర విద్యాశాఖ నిర్ణయించిందని తెలిపారు. అలాగే జాతీయ కౌన్సిల్ టీచర్ ఎడ్యుకేషన్ ఈ ప్రోగ్రాం ద్వారా ప్రస్తుతం బిఎ బిఇడి/బిఎస్సీ బిఈడి/బికాం బిఈడిలతో వస్తాయని, అదే విధంగా జతీయ బాషలను పరిగణలోకి తీసుకొని ఈ ప్రోగ్రాం కొనసాగుతుందన్నారు.

# భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామనగర్, సేవా సదన్ స్కూల్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. పార్వతి వెంచర్ సమీపం నందు వద్ద ఉన్న భవన నిర్మాణం వ్యర్థాలను తొలగించాలని, రామనగర్ అపార్ట్మెంట్ వద్ద ఉన్న కాలువ చాలా వరకు కూరుకుపోయి ఉన్నాయని, కాలువలో మురుగు నీరు సరిగా వెళ్లడం లేదని, జెట్ మిషన్ తో శుభ్రం చేయించాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, వాటిని శుభ్రం చేయాలని, కేబుల్ వర్క్ జరిగిన మూడు లేదా నాలుగు రోజులక్లో ఆ గోతులను పూడ్చివేయాలని, లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాలువలు వార్డు అభివృద్ధి పథకంలో ఉన్నాయని, వాటిని అంచెలంచెలుగా పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యదర్శి బహిరంగ ప్రదేశాల్లో చెత్త ఎక్కువగా పడే ప్రాంతాలను గుర్తించి ప్రతిరోజు చెత్త తొలగించాలని ఆదేశించారు. వాకి-టాకీలో కమిషనర్ మాట్లాడుతూ జోనల్ కమిషనర్ లందరూ ప్రతిరోజూ వారివారి పరిధిలో ఉన్న అన్ని వార్డులలో పర్యటించే పారిశుధ్యంపై దృష్టి పెట్టి పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం సేవాసదన్ స్కూలలో మొక్కలు నాటారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి. శాస్త్రి, జోనల్ కమిషనర్ బి.వి.రమణ, ఎఎంఒహెచ్ కిషోర్, ఎ.డి.(హారికల్చర్) ఎం. దామోదరరావు, కార్యనిర్వాహక ఇంజినీరు రత్నాలరాజు, టిపిఎస్ ఝాన్సీ, సహాయక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా.. అధైర్యపడవద్దు

**నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్**



పరామర్శిస్తున్న శివప్రసాద్

కొయ్యూరు (విజయభాను న్యూస్) : ప్రమాదంలో గాయనడిన వైసిపి నాయకులకు మీకు అండగా నేనున్నా అధైర్య పడవద్దని నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ అన్నారు. ఈస్ట్‌గోదావరి జిల్లా రంప చోడవరం నియోజకవర్గం రాజఒమ్మంగికి చెందిన వైసిపి నాయకులు కనిగిరి వీరబాబు, వెన్న నూకరాజు, చింతలపూడి వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శివప్రసాద్ సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అలాగే ప్రత్యేకంగా వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆర్థికపరమైన అవసరం వచ్చినా తనను సంప్రదించాలని డాక్టర్లకు చెప్పారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం కావాలన్నా నన్ను సంప్రదించాలని, మీకు అండగా ఉంటానని బాధితుల కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

# మేజర్ పంచాయతీ హై స్కూల్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



సబ్బవరం (విజయభాను న్యూస్) : మేజర్ పంచాయతీ హై స్కూల్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రముఖ అంబేద్కర్ వాది గొటివాడ సామ్రాట్ కుమార్ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఐ.రమణ, ప్రధానోపాధ్యాయులు ఎస్. అప్పలరాజు ముఖ్య అతిధులుగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు.

ప్రధానో పాధ్యాయులు అప్పలరాజు మాట్లాడుతూ భగవద్గీత, ఖురాన్, బైబిల్ ఎలాగో దేశానికి రాజ్యాంగం అలాంటిది. అటువంటి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని హై స్కూల్ లో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం అలాగే ఈ విగ్రహ నిర్మాణానికి ఎంత గానో కృషి చేసిన సామ్రాట్ కుమార్ వారి బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో సీనియర్ దళిత నాయకులు దువ్వు దుర్గాలు, కొమ్ము కోటి, విద్యా కమిటీ చైర్మన్ కర్రి జగ్గారావు, కోరుబిల్లి మారాజు, పెట్ల పెంటరావు, విశ్వనాధం మాస్టర్, చిన్నమ్మాయి, చంటి, తదితర హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిక్కవానిపాలెం తీరంలో న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు పిక్నిక్ సందడి



పరవాడ (విజయభాను న్యూస్) : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తిక్కవానిపాలెం తీరంలో పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరిగింది. పరవాడ న్యూప్రెస్ క్లబ్ మిత్రులు అందరూ అటపాటలుతో సరదాగా గడిపారు.

అనంతరము నూతనంగా ఇద్దరు కి బండారు కుమార్ (విశాఖటుడే),సునీల్ జోష్ (ఉత్తరప్రభ) సభ్యులుకు న్యూప్రెస్ క్లబ్ లో సభ్యత్వన్ని కల్పించారు.

ఈ కార్యక్రమంలో న్యూ ప్రెస్ క్లబ్ అద్యక్షులు లాలం కృష్ణారావు, సెక్రెటరీ పైల సన్యాశినాయుడు, గౌరవ అద్యక్షులు పరవాడ జగదీశ్వరావు, వైస్ ప్రెసిడెంట్ పైల ప్రసాద్, నాగేశ్వరావు,పి. అక్కునాయుడు,రామకృష్ణ, లక్ష్మి ప్రసాద్, బండారు కుమార్, సునీల్ జోష్ తథితర్లు పాల్గోన్నారు.

# రెడ్డి పాలెం గ్రామం లో కనీస అవసరాలు కరవు

- గ్రామాన్ని సందర్శించిన మండల బీజేపీ అధ్యక్షులు వంతాల తమ్మన్న
- మంచినీరు, రోడ్డు, సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు తో కలిసి డిమాండ్
- పలు సమస్య లపై ఎంపీడీఓకి వినతిపత్రం



రెడ్డి పాలెం గ్రామస్తుల తో మాట్లాడుతున్న బిజేపి నాయకులు

అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలం లో గల మారుమూల గ్రామమైన రెడ్డి పాలెం గ్రామాన్నిమండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వంతాల తమ్మన్న సందర్శించి గ్రామం లోగల గిరిజనులు తో ముచటించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేదని, త్రాగడానికి గుక్కెడు మంచినీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువులకు స్కూల్ బిల్డింగ్ గాని అంగన్వాడీ సెంటర్ లేక చెట్ల క్రింద పిల్లలకు చదువులు చెప్పాల్సివస్తుందని పలుమార్లు నాయకులు, అధికారులు ద్రుష్టి కి తీసుకోని వెళ్లిన సమస్య నేటికీ తిరలేదనిబాధలను వెళ్లబుచ్చారు.రెడ్డి పాలెం గ్రామానికి అనుకోని మూడు గ్రామాలు ఉన్నాయని ఆ మూడు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక అత్యవసర సేవలకు ప్రభుత్వహాస్పిటల్ కి వెళ్లాలంటే సుమారు ముప్పై కిలోమీటర్లు నడిచి ప్రయాణం చేయాలనీ, గర్భిణీ స్త్రీ లని హాస్పిటల్ కి తీసుకోని వెళ్లాలంటే డోలి కట్టాల్సిందేనని వాపోయారు.ఈ మూడు గ్రామాల మధ్య దూరం రెడ్డి పాలెం నుండి రచకీలం నాలుగు కిలోమీటర్లు,రెడ్డి పాలెం నుండి పాలబంద కు మూడు కిలోమీటర్లు దగ్గర్లో బిటీ రహదారి నుండి రెడ్డి పాలెంనకు మూడు కిలోమీటర్లు అయితే ఎటు వైపు నుండి రోడ్డు సౌకర్యం కల్పించిన మాకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు తెలియజేశారు. ఇక నైనా నాయకులు,సంబందించిన అధికారులువెంటనే స్పందించి సమస్యలను పరిష్కారం కృషి చెయ్యాలని గ్రామస్థులతో కలిసి బీజేపీ నాయకులు వి.తమ్మన్న% డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో బి. మల్లుదోర, మామిడి నారాయణ, బూరు ధర్మరాజు, బి. సోమేశ్వరరావు, బి. బంగారాజు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర కార్యదర్శి,టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటానూకరాజు ఆధ్వ ర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం సోమ వారం జరిగాయి .అంబేద్కర్ విగ్రహానికి నూక రాజు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసారనీ అన్నారు. అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలు నడంచుకోవారనీ కోరారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి బి.ఆర్.అంబేద్కర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచం గర్వించదగ్గ మేధావి, న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త, విద్యావేత్త, రాజకీయవేత్త, సంఘసంస్కర్త, మానవశాస్త్రవేత్త, రచయిత తన జాతితో బాటు, దేశ అభ్యుదయానికి కృషి చేసిన మహానుభావుడు, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ శ్రీశ్రీశ్రీ శబరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.ప్రపంచ తొలి రెల్లికవి మంగళగిరి ప్రసాదరావు చేతులమీదుగా దళిత బాందవుడు శివ శంకర్ రావు, పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ, ఇతర జనసేన నాయకుల సమక్షంలో సోమవారం ఇందిరా కాలనీ, రెల్లి వీధి జరిగింది.. బహుశా ఉత్త రాంధ్రలో ఒక్కటే విగ్రహావిష్కరణ అది కూడా రెల్లివీదిలో జరగడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ వలనే ఈ సమాజం లో దళితులకు ఎంతో గౌరవం దక్కింది అని అగ్ర కులాల వారు కి సమాజంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న రని తెలియజేశారు.

విగ్రహ దాత బొలిసెట్టీ సత్య నారాయణ మాట్లాడుతూ దళితులు అభివృద్ధి వారు చదువులు వల్లీ సాధ్యమని రెల్లి కులం ఎంతో అభివృద్ధి చెందాలి అని ఆయన వ్యాఖ్యా నించారు. జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ కూడా రెల్లి కులం ని స్వీకరించడం జరిగింది. అని ఈ సంద్భంలోనే గుర్తుకు తెచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు సంకు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి దీటుగా అభివృద్ధి, 33.5% పెరిగిన అభివృద్ధి వ్యయం

- జగన్ తోనే ఎయిడెడ్ కు జీవం, 2019-20లో రూ.10.048 కోట్ల గ్రాంటు
- చిన్నారి జ్యోతిషకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- పార్లమెంటరీ ప్రజాస్వమ్యంలో పార్లమెంటరీ కమిటీలది కీలక పాత్ర
- పార్లమెంటు పనతీరుపై సుప్రీం కోర్టు వ్యాఖ్యలు చూసి అన్ని పార్టీలు నేర్చుకోవాలి
- మోడీ -పుతిన్ ల సమావేశంతో ద్వైపాక్షిక సంబందాలు బలోపేతం
- రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ కు ఘణ నివాళి
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి దీటుగా అభివృద్ధినీ చేపడుతోందని. సంక్షేమం, అభివృద్ధే గీటురాయిగా ఏపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు, వ్యయం చేస్తోందని ఆర్బీఐ విశ్లేషించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. అభివృద్ధి వ్యయం 2020-21తో పోల్చితే 2021-22లో ఏకంగా 33.5 శాతం మేర పెరిగినట్లు ఆర్బీఐ వెల్లడించిందని అన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి కాగ్ నివేదికలో మరోసారి తేటతెల్లమైందని అన్నారు. అన్నిరకాల ఎయిడెడ్ విద్యాసంస్థలకు చంద్రబాబు హయాంలో 2018-19లో రూ.9,600 కోట్లు గ్రాంటుగా ఇవ్వగా, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019-20లో రూ.10,048 కోట్లు ఇచ్చిందని కాగ్ నివేదికలో వెల్లడించినట్లు తెలిపారు.

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఏడుగురు మొక్కు తీర్చుకు నేందుకు తిరుపతి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని, మరణించిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి మృత్యుఒడి నుంచి బయటపడ్డ రెండేళ్ల చిన్నారి జోషితకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయన్న రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌తో గట్టిగా ఏకీభవిస్తున్నానని, ఎందుకంటే అవి పార్లమెంటు సమర్ధవంతంగా పనిచేయడానికి మరియు పరిపాలనా పరమైన జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తాయని అన్నారు.

మెదటి వారం 53% రాజ్యసభ కార్యకలాపాలు వృధా అయ్యాయని, ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందని అన్నారు. పార్లమెంటు పనితీరుపై సుప్రీం కోర్టు వ్యాఖ్యలు చూసి అన్ని పార్టీలు నేర్చుకోవాలని, చైర్‌తో సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల సమావేశం ఫలవంతం కావాలని. పుతిన్ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఊపునిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని దివ్య స్మృతికి నిండు మనసుతో నివాళు లు అర్పిస్తున్నానని ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు.

# ఏరియా ఆస్పత్రిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

## సూపర్డెంట్ డాక్టర్ డేవిడ్ వసంత కుమార్, నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి



విశాఖపట్నం జిల్లా (నర్సీ పట్నం) (విజయభాను న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సోమవారం నర్సీ పట్నం ఏరియా ఆస్పత్రిలో క్యాజు వాలిటీ వద్ద అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ డేవిడ్ వసంత కుమార్, నర్సింగ్ సూపర్డెంట్ సిస్టర్ పద్మావతి ఆర్ యమ్ ఒ డాక్టర్ సింహాద్రి తో పాటు హెడ్ నర్సు సుందరి ఇతర డాక్టర్లు పాల్గొన్నారు. సెక్యూరిటీ సిబ్బంది ఉదయ్ తదితరులు శానిటేషన్ సిబ్బంది మర్రా చిన్ని తదితరులు అదేవిధంగా నర్సింగ్ స్టాఫ్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూలమాలలను అలంకరించి పూలను వెదజల్లుతూ తమ నివాళులు అర్పించారు. ఆసుపత్రికి వచ్చిన మరికొంతమంది కూడా కార్యక్రమాలు చూసి ఆనందం వ్యక్తం చేసి, వారు కూడా నివాళులర్పించారు.

ఈ విధంగా ఏరియా ఆస్పత్రిలో క్రమం తప్పకుండా అంబేద్కర్ కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు కొనియాడుతున్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 65వ వర్ధంతి కార్యక్రమం



భీమునిపట్నం (విజయ భాను న్యూస్): భారత రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 65 వ వర్ధంతి సందర్భంగా మంత్రి అవంతి భీమిలి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి అలాగే రెల్లి వీధి జంక్షన్ లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి భీమిలి జీవీఎంసీ 3 వ వార్డు వై సిపి నాయకులు ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు మైలపల్లి. షణ్ముఖ రావు, జిల్లా అధికార ప్రతినిధి చిల్లా కరుణాకర్ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, భాగం గోపాల్ రావు, బి ఆర్.బి.నాయుడు, మైలపల్లి లక్ష్మణరావు, కొండ్రు రామ సూరప్పుడు, వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగ ), గుండాసు మధు నాయుడు, చెల్లూరి గౌరి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలీ జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ లో వైసీపీ పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి అక్కరమాని. పద్మావతి రామునాయుడు విచ్చేసి అంబేద్కర్ కి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగుపిల్లి.ప్రసాద్,మాజీ కౌన్సిలర్ జి.వి రమణ, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన రాము, కుంచపు. శివరామకృష్ణ, వివిధ వార్డ్ అధ్యక్షులు వెంపాడ వెంకట రమణ రెడ్డి,కొప్పల. కృష్ణ, దళిత యువకులు పాల్గొన్నారు.

# ఓక్రిడ్జ్ పాఠశాల సమాజ శ్రేయస్సు కోసం

## కొత్త ఆవిష్కరణల సంస్కృతిని విద్యార్థుల్లో కలిగిస్తుంది



భీమునిపట్నం (విజయభాను న్యూస్): ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖపట్నం విద్యార్థులు 3వ వార్షిక ఎడిషన్ కోసం, నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ సంస్థ మరియు మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కలిసి టీమ్ స్టీమ్ ఛాలెంజ్ 2021-22 కోసం సిద్ధమవుతున్నదనీ ఓక్రిడ్జ్ పాఠశాల ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014లో హుదూద్ తుఫాను వలన వైజాగ్ లో ఎలాంటి అనుభవాలను ఎదుర్కొన్నామనే విషయాలను వివరించారు.విద్యార్థుల్లో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, విద్యార్థుల ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, శాస్త్రవేత్తల మధ్య అనుభవాలను పంచుకోవడం ద్వారా ఓక్రిడ్జ్ పాఠశాల సమాజ శ్రేయస్సు కోసం కొత్త ఆవిష్కరణల సంస్కృతిని విద్యార్థుల్లో కలిగిస్తుందని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ వివరించారు. ఉష్ణమండల తుఫానులపై దృష్టి సారించడమే మొదటి ఛాలెంజ్ అని అన్నారు.. అనంతరం ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ కెర్రీ ఇమ్మాన్యుయేల్ విద్యార్థులతో చర్చించారు.ప్రొఫెసర్ కెర్రీ ఇమ్మాన్యుయేల్ 4వ తరగతి నుండి 11వ తరగతి చదువుతున్న విద్యార్థులతో తన, తుఫానుల దృష్ట్యా జరిగే పరిణామాలను తన మొదటి అనుభవాన్ని పంచుకున్నారు. వాతావరణ శాస్త్రంలో జరిగే ప్రతిదానికీ తుఫానులు ఒక గొప్ప ప్రయోగశాల అని మరియు అవి వాతావరణానికి ఉత్తమమైన ప్రదేశాలు అని అన్నారు. విపరీతమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడానికి ఎలా సిద్ధంగా ఉండాలో విద్యార్థులతో చర్చించారు. సంవత్సరం కాలంలో వాతావరణ మార్పులకు సంబంధించిన అసాధారణమైన వాటిని ఉపయోగించి ఎలా తెలుసుకోవచ్చు అనే విషయాలను వివరించారు. ఇంటర్ డిసిప్లినరీ వాతావరణంలోని సవాళ్లను పరిష్కరించడానికి కొత్త మార్గాలను ఎలా ఆవిష్కరించాలో సూచనలు సలహాలను ఇచ్చారు. మైక్రోకంట్రోలర్ యునో సెన్సార్‌లను ఉపయోగించి తమ ప్రాజెక్ట్‌ను విస్తరించే మార్గాల కోసం వారి ఆలోచనలను పంచుకున్నారని, వారి పరికరా లను మినీ వాతావరణ స్టేషన్లుగా మార్చడానికి కోడింగ్ విధానాన్ని కూడా ఆవిష్కరించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.


## రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే

# అంబేడ్కర్‌కి నిజమైన నివాళి



పెద్దాపురం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ద్వారా మాత్రమే అంబేడ్కర్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మనంకు మనంగా సమర్పించుకున్నామని ప్రతిజ్ఞలో చదువుతామని గుర్తు చేసారు. ప్రజాస్వామ్య, సార్వభౌమాదికార, గణతంత్ర,సామ్యావాద, లౌకిక భారతాన్ని నిర్మిస్తామని ప్రతిజ్ఞచేసిన నేటి పాలకులు వాటిని నాశనం చెయ్యడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు.

నాడు అంబేడ్కర్ చదువుకుంటానంటే ఎలా చదువును అందకుండా చేసే ప్రయత్నం చేసారో నేడు అదే విధానం కొనసాగుతుందని అన్నారు. సామాజిక న్యాయం తుంగలో తొక్కబడిందని అన్నారు. ఒక మనిషి ఒక ఓటు దగ్గర మనం సమానత్వం సాధించామని, కానీ ఒక మనిషి ఒక ఆర్థిక వ్యవస్థలో మనం సమానత్వం సాధించలేదని నాడు అంబేడ్కర్ పేర్కొన్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, కార్మికులు హక్కుల కోసం నిలబడ్డారని అన్నారు. నేటి పాలకులు వాటిని తుంగల్లో తొక్కే పని ప్రారంభించారని తెలిపారు. విగ్రహాలకు దండలేసి దన్నంపెట్టి అదే విగ్రహాల సాక్షిగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, సార్వభౌమాదికారాన్ని, లౌకిక భారతాన్ని కాపాడుకోవాలని విజప్తి చేశారు. నాడు మతోన్మాదులు డిశంబర్ 6 1992న బాబ్రీ మసీదును కూల్చేసి వీరంగం సృష్టించారని, లౌకక భారతానికి విఘాతం కలిగించారని అన్నారు. నాడు బాబ్రిమసీదును కూల్చేసిన వారే నేడు కేంద్రంలో అధికారం వెలగబెడుతూ మొత్తం రాజ్యాంగాన్నే నాశనం చేయాలనుకుంటున్నారని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మనం అంబేడ్కర్ కి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, డి.కృష్ణ, డి.సత్యనారాయణ, ఎమ్.రాంబాబు, సిఐటియు మండల కార్యదర్శి దాడిబేబి, డి. క్రాంతి కుమార్, సిపిఎం నాయకులు కూనిరెడ్డి అప్పన్న, సిరిపురపు శ్రీనివాస్, వై.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



**భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.**

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



పాడేరు (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రపంచానికే ఆదర్శం అన్నారు.

భారత దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు భావాలూ ఆచరణీయ మని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. నడిచే విశ్వవిద్యాల యంగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ పిఐటియు ఈఈ కె.శ్రీనివాసరావు, పిఆర్‌ఈఈ కె.మాల కొండయ్య, డి ఈ ఈ నరేష్ కుమార్ ,ఐటీడీఏ ఏ ఏ ఓ శ్రీనివాస్ కుమార్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపీ డి జె గిరిబాబు,డి డి కార్యాలయం సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 65వ వర్ధంతి వేడుకలు

అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా అన్నవరం లో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా స్దానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా స్దానిక దళిత నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దళిత నాయకుడు, తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటు కార్యదర్శి సరమర్ల.మధుబాబు మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.

# డా.బి.ఆర్.అంబేడ్కరుకు ఘనంగా నివాళులు అర్పించిన ఈపిడిసిఎల్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఏపిఈపిడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయంలో సోమవారం డా.బి.ఆర్.అంబేడ్కర్ 65వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.సంస్థ కార్పోరేట్ కార్యాలయం ప్రాంగణంలోని భారతరత్న డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు, కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాన వులంతా సమానమేనని, స్వేచ్ఛా, స్వాంతంత్ర్యాలు అందరికీ దక్కాలన్న దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అని ఈపిడిసిఎల్ డైరెక్టర్లు కె.రాజబాపయ్య, బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, అర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, గొప్ప సంఘ సంస్కర్తగా ఆయన పాత్రను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఎస్.టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సి.హెచ్. సాయిబాబు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు సి.శ్రీనివాసమూర్తి, ఒ.సింహాద్రి, జి.చిరంజీవిరావు, పి.వి.రమణరావు, డి.సుమన్ కళ్యాణి, జనరల్ మేనేజర్లు, కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



స్థానిక సంస్థల కోటా నుండి శాసనమండలి సభ్యురాలిగా ఎన్నిక కాబడిన వరదు కళ్యాణి ని విశాఖపట్నం కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటి చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువవేసి పుష్పగుచ్చెం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ లీగల్ సెల్ అద్యక్షులు కరణం కృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమారోహానికి పీఠాధిపతులకు ఆహ్వానం



పెందుర్తి (విజయభాను న్యూస్): త్రిదండి చినజీయర్ స్వామి నిర్వహిస్తున్న శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహానికి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం చిన జీయర్ స్వామి తరపున అష్టాక్షరీ జీయర్ స్వామి చినముషిడివాడలోని పీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములకు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఫిబ్రవరి నెలలో భారీ ఎత్తున తలపెడుతున్న సహస్రాబ్ది సమారోహంలో పాల్గొనాల్సిందిగా కోరారు. అంతకుముందు త్రిదండి చినజీయర్ స్వామి ప్రతినిధులను విశాఖ శ్రీ శారదాపీఠం మర్యాదపూర్వకంగా ఆహ్వానించింది. పీఠం ప్రధాన ద్వారం వద్ద వేద విద్యార్థులు గురువందనం సమర్పించారు. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి అష్టాక్షరీ జీయర్ స్వామిని రాజశ్యామల అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. పీఠం ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు జివిఎంసి మేయర్, కమిషనర్ ఘన నివాళి



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డా. జి. లక్ష్మీశ సోమవారం డాబాగార్డెన్స్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ 65వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో బడుగు, బలహీన వర్గాల వారికి ఉపయోగపడే విధంగా రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అని, తన తుది శ్వాశ వరకు పేద, మధ్య తరగతి అభ్యుదయానికి పాటు పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశ పౌరులకు సమాన హక్కులు, దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహా నాయకుడని, మన రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన వ్యక్తి అని తెలిపారు.



# వీజీఎఫ్ సర్దుబాటు చేస్తేనే పెట్రోకెమికల్ కాంప్లెక్స్



న్యూఢిల్లీ : వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) సర్దుబాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వస్తేనే కాకినాడలో పెట్రోకెమికల్ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యమవు తుందని పెట్రోలియ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పష్టం చేశారు. రాజ్యసభలో సోమవారం విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ కాకినాడలో 32 వేల 901 కోట్ల రూపాయల వ్యయంతో పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం 2017 జనవరి 27న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెయిల్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్‌తో ఎంవోయూ కుదుర్చుకున్నట్లు చెప్పారు. తదనంతరం ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరిగింది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చాలంటే వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే భరించాలని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. అనంతరం వీజీఎఫ్‌ను సమకూర్చవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. పెట్రోకెమికల్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు భారీ మూలధన వ్యయం, పెట్టుబడుల అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాలిస్తే ప్రత్యక్షంగాను, పరోక్షంగాను అది ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. పారిశ్రామీకరణతోపాటు రాష్ట్రానికి పన్నుల రూపంలో రాబడి పెరగడమే కాకుండా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. అందువలన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వమే దీనిపై తగిన నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని మంత్రి తన జవాబులో స్పష్టం చేశారు.

### ఖరగపూర్-విజయవాడ మధ్య డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్

ఖరగపూర్, విజయవాడ (1115 కి.మీ), విజయవాడ-నాగపూర్(975కి.మీ)ల మధ్య డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ నిర్మాణం కోసం రైల్వే శాఖ డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నట్లు గనుల శాఖ మంత్రి ప్రల్హాద్ జోషి వెల్లడించారు. రాజ్యసభలో శ్రీ విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ నేషనల్ మినరల్ పాలసీ కింద డెడికేటెడ్ మినరల్ కారిడార్లు కల్పించాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. మైనింగ్ చేసే ప్రాంతాల నుంచి ఖనిజాలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి ఈ కారిడార్లు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. మినరల్ కారిడార్లకు అనుబంధంగా ఖనిజ రవాణా కోసం స్థానికంగా సమగ్రమైన రీతిలో నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా భారీ సరకులతో పొడవాటి ట్రైన్ల ద్వారా రవాణా చేసేలా రూపుదిద్దుకుంటాయని మంత్రి చెప్పారు.

## ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో

# డా.బి.ఆర్. అంబేద్కర్ 65 వ వర్ధంతి వేడుకలు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్. అంబేద్కర్ 65 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త , నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 65 వ వర్ధంతి కార్యక్రమంజరిగింది. ఈ సంధర్బంగా డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపకల్పన చేసారని అన్నారు. ఆ మహానుభావుల స్ఫూర్తితో వారి ఆశయాలకు అనుగుణంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు నైతికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రత్యేకమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు,మరియు కార్పొరేటర్లు, కె వి శశికళ,కటారి అనిల్ కుమార్ రాజు,సాడి పద్మ రెడ్డి, సారిపల్లి గోవింద్, ఉషశ్రీ, బర్కత్ అలీ, చల్ల రజని ఈశ్వరరావు, వై సిద్ధార్థ, బులుసు జగదీశ్, జి. వి. రమణి,పైడి రమణ, నీలి రవి, పైడి రత్నాకర్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్లు కార్యకర్తలు మహిళలు, పాల్గొన్నారు.

# జగనన్న సంపూర్ణ గృహహక్కు పై వాస్తవాలు తెలుసుకోండి

## - నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహహక్కు పై ప్రజలు అపోహలు వీడి వాటి వాస్తవాలు తెలుసుకోవాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. సోమవారం అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణమండపం లో జగనన్న సంపూర్ణ గృహహక్కు పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంబంధిత బ్రోచర్ ను ఆవిష్కరించారు.

ఆనంతరం లబ్ధిదారులకు ఎన్ ఓ సి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో అమలైన ఓటీఎస్ స్కీంలో నిర్ణయించిన మొత్తాన్ని కట్టిన వారికి, తాకట్టు పెట్టిన నివాసిత స్థలపత్రం కానీ, డీఫామ్ పట్టా కానీ తిరిగి ఇవ్వబడేది. ఏ విధమైన అమ్ముకునే హక్కు కానీ, వారసులుకు బహుమతిగా రిజిస్ట్రేషన్ చేసే హక్కు కానీ లభించేది కాదని కాని ఇప్పుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంలో లబ్ధిదారుడికి వాళ్ల ఇళ్లపై సర్వహక్కులు కల్పించబడతాయి. అమ్ముకోవడానికి, బహుమతిగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఏ విధమైన ఇబ్బంది ఉండదు. ప్రభుత్వమే వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తుంది. భవిష్యత్తులో ఏ విధమైన ఇతర లింకు డాక్యుమెంట్లు అవసరం లేకుండా, ప్రభుత్వం ఇచ్చిన రిజిస్టర్డ్ డాక్యుమెంటుతో అమ్ముకుని నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో లో జివిఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు, సాడి పద్మా రెడ్డి, ఆళ్ళ లీలావతి, ఉషశ్రీ, కామేశ్వరి, వెంకటరమణ, పోతు సత్యనారాయణ, మరియు జివిఎంసి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సమాన అవకాశాల సమాజ నిర్మాణం అంబేద్కర్ ఆశయం

## ఏయూలో అంబేద్కర్‌కు ఘన నివాళి



ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : సమాన అవకాశాలను కల్పించే సమాజాన్ని నిర్మించడమే బి.ఆర్ అంబేద్కర్ ఆశయంగా పనిచేసారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే దిశగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు సమాజంలో అసమానతలు తొలగించడానికి, అందరికీ అవకాశాలు కల్పనకు చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన వంటి పథకాలు సమాజంలో ప్రతీ కుటుంబానికి విద్యను చేరువ చేస్తున్నాయన్నారు. అనంతరం న్యాయ కళాశాల వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి సైతం వీసీ ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి. రవీంద్రనాథ్ బాబు,ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్యఎస్.సుమిత్ర, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్,ఎస్.కె భట్టి, డీన్‌లు టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, పి.ప్రేమానందం, ఎన్.కిషోర్ బాబు, కె.బసవయ్య, బి.ముని స్వామి, కుంజం నాగేశ్వర రావు,సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల వైద్య నిపుణుడు గంగాధర ప్రసాద్

## సంతాప సంభలో గీతం అధ్యక్షుడు భరత్



సాగర్‌నగర్ : ( విజయభాను న్యూస్) : కొద్ది రోజుల క్రిందట ఆకస్మికంగా మృతి చెందిన గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాధర ప్రసాద్ ఎంతో నిబద్ధత గల వైద్య నిపుణుడు అని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి ఆవరణంలో సోమవారం తేది: 06-12-2021న జరిగిన సంతాప సభలో దివగంత గంగాధర ప్రసాద్ చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళలర్పించిన అనంతరం గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రసంగించారు.

గీతం నుంచి వందల సంఖ్యలో నైపుణ్యం గల దంత వైద్యులను తయారు చేయడంలో, రాష్ట్రంలో అత్యుత్తమ దంతవైద్య కళాశాలగా తీర్చిదిద్దడంలో డాక్టర్ గంగాధర ప్రసాద్ అవిశ్రాంత కృషి ఉందన్నారు. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న గీతం దంత కళాశాలలో విద్యార్థుల హజరు, ఇంటర్న్‌షిప్, పరీక్షల నిర్వహణ విషయంలో ఎలాంటి వత్తిడులు ఎదురైనా స్థిర నిర్ణయంలో ఉండే వారని తెలిపారు. డాక్టర్ గంగాధర ప్రసాద్ మరణం పూడ్చలేనిదన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ గంగాధర ప్రసాద్ పరిపాలనాధ్యక్షుడుని, దంత వైద్య రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు, దంత వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి శంకర్, సహచర వైద్యులు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com